# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.17.09.2018.**

## నకిలీ ఆధార్ కార్డులు మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లను తయారు చేస్తున్న ముఠా గుట్టు రట్టు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు

***నిందితుల వద్ద నుండి కంప్యూటర్, సి.పి.యు, స్కెనర్, ల్యామ్ నేషన్ మిషన్, కట్టర్, నకిలీ ఆధార్ మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లు మరియు బైకు, నాలుగు సెల్‌ఫోన్‌లు రూ.3,230 /-ల నగదు స్వాధీనం***

విజయవాడ నగర్ పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమల రావు గారి ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నగరంలో జరుగుతున్న వివిద రకాల మోసాలపై దృష్టి పెట్టి కటిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈక్రమంలో భాగంగా ది.17.09.2018వ తేది టాస్క్‌ఫోర్ వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ జి.రాజీవ్ కుమార్ గారి ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలసి గవర్నర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నకిలీ ఆధార్ కార్టులు మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లను తయారు చేయు ముఠాను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి కంప్యూటర్, సి.పి.యు, స్కెనర్, ల్యామ్ నేషన్ మిషన్, కట్టర్, నకిలీ ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్‌లు మరియు బైకు, నాలుగు సెల్‌ఫోన్‌లు, రూ.3,230/-ల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

వివరాలలోకి వెళ్ళితే...కృష్ణాజిల్లా, రెడ్డిగూడెం మండలం, నాగులూరుకు చెందిన నందిపాము పృద్వీరాజ్(33) అను అతను గత కొంత కాలంగా విజయవాడ పరిసర ప్రాంతాలలో కొంత మంది వ్యక్తులను పరిచయం చేసుకుని చట్ట వ్యతిరేకంగా నకిలీ ఆధార్ కార్డులు మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లను తయారు చేసి ఇచ్చుటకు గాను వారి దగ్గర నుండి కొంత నగదును తీసుకుని మైలవరంకు చెందిన బుజ్జీ జిరాక్స్ సెంటర్‌లో పని చేయుచున్న కంప్యూటర్ ఆపరేటర్ అయిన ఉల్లిపల్లి నాగరాజు(23) అను అతని సహకారంతో ఆధార్ కార్డులను కంప్యూటర్ ద్వారా ఫోటోలను మరియు అడ్రస్సులను మర్చడం ద్వారా మరియు డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి కంప్యూటర్ ద్వారా వేరే వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్‌లపై వీరి ఫోటోలను పెట్టి నకిలీ వాటిని తయారు చేసి సంబందిత వ్యక్తులకు ఇవ్వడం జరుగుతుంది. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్ వారికి రాబడిన సమాచరం మేరకు గవర్నర్‌పేట, బందరు రోడ్డు, రాఘవయ్య పార్కు, ఎదురుగా నందిపాము పృద్వీరాజ్ అను అతనిని అదుపులోకి తీసుకుని అతని వద్దనుండి నకిలీ ఆధార్ కార్డులు మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లను స్వాధీన పరచుకుని, అతన్ని విచారించి అతని తీసుకుని మైలవరం వెళ్ళి తనకు సహకరిస్తున్న ఉల్లిపల్లి నాగరాజును మరియు తయారు చేయుటకు ఉపయోగించు కంప్యూటర్, సి.పి.యు, స్కెనర్, ల్యామ్ నేషన్ మిషన్, కట్టర్, నకిలీ ఆధార్ మరియు డ్రైవింగ్ లైసెన్స్‌లు మరియు బైకు, నాలుగు సెల్‌ఫోన్‌లు రూ.3,230/-ల నగదు స్వాధీనం చేసుకుని సదరు వ్యక్తులను గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్‌లో అప్పగించగా, గవర్నర్‌పేట పోలీసువారు కేసు నమోదు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ గారు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎవరు పడితే వారికి తమ ఆధార్ కార్డులు ఇవ్వవద్దని మరియు నెట్ సెంటర్‌లో, ఆన్‌లైన్‌లలో ఎటువంటి అనుమతి లేకుండా ఆధార్ మరియు డ్రైవింగ్ లైసెల్స్‌లను నకిలీ తయారు చేయవద్దని అవిదంగా చేసిన వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.

--xx--